19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు : 8

## వీరోచిత పోరాటానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత.



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని సర్వాయి పాపన్న కూలదోసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసి బహుజనులకు రాజ్యాధికారం కావాలని రాజకీయ చైతన్యాన్ని పరిచయం చేశాడన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. వీరోచిత పోరాటానికి, -2లో

# రేషన్ కార్డుల జారీ నిలిపివేత..?

**-ఆర్ఐ, తహసీల్దార్ లాగిన్లో పెండింగ్లో వందలాది దరఖాస్తులు.**

**-గత నెలలో జారీ చేసి లబ్ధిదారులకు అందని కళ్యాణలక్ష్మి చెక్కులు**








**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని చెబుతున్నప్పటికి జగిత్యాల అర్బన్ మండలంలో పరిస్థితి వేరుగా ఉంది. గత కొన్ని రోజులుగా జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిపి వేసినట్లు తెలిసింది. గత కొన్ని రోజుల క్రితం ఓ డిప్యూటి తహసీల్దార్ బదిలీ కాగా, అప్పటి నుండి రేషన్కార్డులు జారీ కావడం లేదు. జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, తహసీల్దార్ లాగిన్లో వందలాది సంఖ్యలో రేషన్ కార్డుల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నట్లు తెలిసింది. ఇటీవలే వివాహాలు జరిగి రేషన్ కార్డులో పేర్ల తొలగింపు ఇచ్చే మ్యానువల్ దరఖాస్తులు సైతం వందలాది సంఖ్యలో పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. అయితే రేషన్ కార్డుల జారీ పరిస్థితి ఇలా ఉంటే గత నెలలో జారీ చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సైతం జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్ మండలంలో లబ్దిదారులకు పంపిణీ చేయలేదని తెలిసింది. రేషన్ కార్డుల జారీ, జారీ అయిన చెక్కుల పంపిణీ ఎవరి అలసత్వంతో జరగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డుల జారీ విషయమై అధికారులను సంప్రదించగా ఓ ప్రజాప్రతినిధి ఆదేశాల మేరకు రేషన్ కార్డుల జారీని నిలిపివేసినట్లు సమాధానంఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిలిపిపోయిన రేషన్ కార్డుల జారీ, జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో జారీ అయిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### భారీ వర్షాల దృష్ట్యా

# అప్రమత్తంగా ఉండాలి

### టీజీఎన్పిడిసిఎల్ జగిత్యాల ఎస్ఈ సుదర్శనం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు , రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ  తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దని,  తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల ను ముట్టుకోవద్దని, తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయవద్దని, ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.  ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దని, ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోవాలని, వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దని, -2లో

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను

# స్ఫూర్తిగా తీసుకోవాలి

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18 :** సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్నఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ,  నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న -2లో

### సామాజిక సంక్షేమ శాఖ కేంద్రనిధులపై

# మంత్రి అడ్లూరి సమీక్ష



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 18**

రాష్ట్రసామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన కేంద్ర ప్రభుత్వ నిధు లపై సోమవారం సచివాలయం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్  సమీక్షా సమావేశంనిర్వహించారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి,సోషల్వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులతో రాష్ట్రానికి రావలసిన సోషల్ వెల్ఫేర్ నిధులపై సమగ్రంగా చర్చించారు. అన్ని అంశాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి నివేదిక సిద్ధం చేసినట్లు మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో కేంద్రప్రభుత్వంనుండి రావాల్సిన నిధులు రాకపోవడం తో పేదప్రజలు అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయారని తెలిపారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిననుండి సంక్షేమపథకాలు ఏవిదంగా ప్రజలకు అందించాల నేఅంశాలపైసమీక్షలునిర్వహిస్తు చర్యలుతీసుకొంటున్నట్లుమంత్రి తెలిపారు.ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ గురుకులపాఠశాలల్లో మౌలిక సదుపాయాలుకల్పించేవిషయం లో నిర్లక్ష్యంచేయకుండాచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే డైటింగ్ విషయం లో నాణ్యత -2లో

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 18 :** కొడిమ్యాల మండలానికి చెందిన గుర్రం నరసయ్య తల్లి, గుర్రం భూమక్క,మరియు రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నా రెడ్డి పద్మాకర్ రెడ్డి తల్లి వరలక్ష్మి, గుడిసె నరసయ్య తల్లి దేవమ్మ గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను సోమవారం చొప్పదండి మాజీ సుంకే రవి శంకర్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,మండల నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ కోరారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు నేడు ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సిఐ ఒక ప్రకటనలో కోరారు.

## నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** సెల్ఫోన్ మాట్లాడుతూ అజాగ్రత్తగా, వేగంగా వాహనం నడిపి ఒకరికి మృతికి కారణమైన నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.3500 జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం తీర్పు వెలువరించారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట్లగంగవ్వ 2021 జనవరి 24న రాయికల్ మండలంలోఇన కుమ్మరిపల్లి గ్రామంలో తన బంధువుల ఇంట్లో ఫంక్షన్కు వెళ్తున్న క్రమంలో జగిత్యాలలో టిఎస్ 0 1 యూఏ 3856 నంబర్ గల టాటా ఏస్ వాహనం నడుపుతున్న పరంకుశం వంశీకృష్ణ అనే వ్యక్తి సెల్ఫోన్లో మాట్లాడుతూ అజాగ్రత్తగా, వేగంగా వాహనం నడుపుతూ మోరపల్లి గ్రామ శివారులో టాటాఏస్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గంగవ్వ వాహనం నుండి కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కోడలు మెరుగు రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అప్పటి ఎస్ఐ చిరంజీవి నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్షీటు దాఖలు చేశారు. ఈకేసును విచారించి జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.3500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంతో కృషి చేసిన పిపి మల్లికార్జున్, విచారణాధికారులు కృష్ణకుమార్, చిరంజీవి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## కనక సోమేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఆగస్ట్ 18 :** మల్లాపూర్లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉప అధ్యక్షులు పోగుల నారాయణ కనక సోమేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నాడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, ,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,గడ్డం తిరుపతి రెడ్డి,కళ్యెం నాగేష్ రెడ్డి, పెంట ఆనంద్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

### దశలవారీగా క్వార్టర్స్

# మరమ్మతులు చేపడుతున్నాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 18.** రామగిరి మండలం సెంటినరీ కాలనీ నందుగల సింగరేణి క్వార్టర్స్ ను దశలవారీగా మరమ్మతులు చేపడుతున్నామని రామగుండం-3 ఏరియా నరేంద్ర సుధాకరరావు పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ నందు గల క్వార్టర్స్ పై కప్పులు, శానిటరీ, డ్రైనేజీలు, డోర్లు, ఇతర సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపడుతున్నామన్నారు.క్వార్టర్స్ వెనుక భాగంలో ఉన్న కాలువలు, నీటి సరఫరా, శానిటరీ లైన్ల పై అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని, వాటిని శుభ్రం చేయుట, మరమ్మత్తులను చేయుటలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.అలాగే ఇంటి ముందు కాలువలు మూసివేసి, ఫ్లోరింగ్ చేయడం వల్ల కూడా కాలువలు శుభ్రం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు అనుమతిలేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిస్తే మరమ్మత్తులను త్వరితగతిన చేపడతామన్నారు. ఎస్ టి 2 క్వార్టర్స్ ఇంటి పైకప్పుల డిజైన్, వాటర్ ట్యాంకుల భారాన్ని తీసుకోలేవు. పైకప్పు పై వాటర్ ట్యాంకులు పెట్టడం వల్ల మరియు వాటి పొంగిపొర్లిన (ఓవర్ ఫ్లో ) నీటి వల్ల ఇటీవల ఒక క్వార్టర్లో సన్ షేడ్ (సన్ షెడ్) కూలిందని తెలిపారు. పరిస్థితి విషమించకముందే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతామన్నారు.మరుగుదొడ్లలో డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, పాలతీన్ కవర్లు వేయడం వల్ల శానిటరీ వ్యవస్థ లో ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ఇంటిలోని చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయడం వల్ల పందుల బెడద ఉత్పన్నమవుతుందన్నారు. చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయకుండా చెత్త డబ్బా లో సేకరించి, ఇంటి ముందుకు వచ్చే సివిక్ రిక్షా లో వేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా విషయంలో చేపట్టిన చర్యల వల్ల గతం తో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణాత్మక సమావేశాలలో యూనియన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు, కొన్ని క్వార్టర్లకు కలర్స్ వేసే పనులు చేపట్టామని, మరికొన్ని క్వార్టర్స్ కు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే మిగతా వాటికి కూడా దశల వారీగా కలర్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీవాసులు సివిల్ డిపార్టుమెంటు కు సహకరించగలరని కోరారు.మన పరిసరాలను, మన కాలనీ ను పరిశుభ్రంగా ఉంచడానికి, సెంటినరీ కాలనీ ను సింగరేణిలో ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దడం కొరకు ప్రతిఒక్కరు తోడ్పాటునివ్వాలని ఆకాంక్షించారు.

### పుట్టెడు దుఃఖంలోనూ..

# కొడుకు నేత్రాలు దానం..!



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 18.:** పుట్టెడు దుఃఖంలోనూ... కొడుకు నేత్రాలను తల్లిదండ్రులు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలో నివాసం ఉంటున్న గంగాధరి రమేష్ - శోభారాణి దంపతులకు కూతురు శ్రావణి, కొడుకు సాయిసూర్య గౌడ్(25) సంతానం. రమేష్ సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ లోని ఏరియా స్టోర్ లో జనరల్ మజ్దూర్ గా పని చేస్తున్నాడు. సాయిసూర్య గౌడ్(25), హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ బ్యాంక్ లో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన సాయిసూర్య, ఆదివారం తిరిగి హైదరాబాద్ వెళ్లి విధుల్లో చేరుతానని ఇంట్లో చెప్పాడు. ఆదివారం సాయంత్రం 2గంటల సమయంలో ఇంట్లోని బాత్ రూమ్ లో పడిపోవడంతో, గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి వైద్యులు తెలిపారు. గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కొడుకు అకాల మరణంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిండ్రులతోపాటు సోదరి, అమ్మమ్మ, మేనమామలు కోట రవిగౌడ్, నరేందర్, రఘు కుటుంబ సభ్యులు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి, సాయి సూర్య కార్నియాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు.సాయి సూర్య గౌడ్ కడసారి చూపు కోసం బంధువులు, స్నేహితులు భారీగా తరలి వచ్చారు. కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ కొడుకు నేత్రాలను చేసిన కుటుంబ సభ్యులను బంధువులు, స్నేహితులు, కాలనీవాసులతోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మా చారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ అభినందించారు.

## మొదటి పేజీ తరువాయి...

### భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

.పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఆడకూడదని, ఇంటిలో కి వచ్చే లైన్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవలన్నారు.ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దని, తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్కి సమాచారం ఇవ్వాలని, ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని, స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదని, షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోవలన్నారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు . ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలన్నారు.ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను..

అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పట్టణ అద్యక్షులు దూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క్ రాజు గౌడ్, పురుషోత్తం ,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బిసి సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

### సామాజిక సంక్షేమ శాఖ కేంద్రనిధులపై

పాటించా లని, నిధులు అందించడానికి మంత్రి హామీ ఇచ్చారు.త్వరలో నే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి సామాజిక సంక్షేమ నిధులకోసం సమగ్ర నివేదికను ప్రత్యక్షంగా అందజేసి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదలకు కృషిచేస్తామ నిమంత్రి అడ్లూరిలక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.

### వీరోచిత పోరాటానికి ప్రతీకగా...

సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**-గోదావరి నదికి పెరిగిన వరద ఉధృతం**
**-నూతన ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికార యంత్రాంగం**
**-పక్కీర్ కొండాపూర్ గ్రామానికి నిలిచిన రాకపోకలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (18) :** లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నదికి వృద్ధత వస్తున వరదనీరు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఎగువన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ అధికారుల ఆదేశాను సారంగా ,జగిత్యాల జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్,ఎర్దండి గ్రామాలలో గోదావరి నది తీరాన్ని తహాశీల్దార్ వరప్రసాద్ , ఎంపిడిఓ మహమ్మద్ సలిం, ఎస్ ఐ అనిల్ సిబ్బంది తో కలిసి గోదవరి నది తిరం ను పరిశీలించారు.గోదవరి నది వైపు ఎవరు వెళ్ళకుండా రహదారి దిగ్బందం చేసి హెచ్చరిక బోర్డులను ఎర్పాటు చేశారు. బారిగ వరదపోటు వస్తె నూతన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాల్లో నివాసం ఉంచేందుకు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి సౌకర్యాలను ఏర్పాటు చేసి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మండలంలోని గోదుర్ ,తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్ ,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్, మూలరాంపూర్, ఎర్దండి ,కేశపూర్ ,కోజన్ కొత్తూరు, కోమటి కొండాపూర్ ,వర్షకొండ ,డబ్బా,ఎర్రపుర్, అమ్మక పెట్, ఇబ్రహీంపట్నం గ్రామలలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయ మయ్యాయి. ఫకిర్ కొండాపూర్ - యామాపూర్ గ్రామాల మధ్య ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం దశలో ఉండగా ప్రయాణికుల సౌకర్యం ఆయా గ్రామాలకు రాకపోకలను ఎలాంటి ఇక్కట్లు కలగకుండా ఉండేందుకు ఏర్పాటుచేసిన అప్రోచ్ రహదారి జలమయమై నీటి ప్రవాహంలో కొట్టుకొని పోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.ఇబ్రహీంపట్నం -వర్షకోండ గ్రామల మధ్య ఉన్న లో లెవెల్ వంతెన పొంగిపొరలడంతో రాకపోకలు నిలవగా స్థానికుల సహాయంతో ఆయా గ్రామాల ప్రజలు గమ్యాలను చేరారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయా గ్రామాలలో మైకుల ద్వారా ,సోషల్ మీడియా ద్వారా ప్రజలను మండల అదికారులు అప్రమత్తం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

# భారీ వరదతో నిండుకుండలా కోటిలింగాల గోదావరి

**-శ్రావణ సోమవారం భక్తుల సందడితో పోలీసుల గస్తి ఏర్పాటు**



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 18 :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని క్రిందికి వదలడంతో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని కోటిలింగాల వద్ద గోదావరినది ఎల్లంపల్లి రిజర్వాయర్ నిండు కుండ లా మారింది.శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో గోదావరి పుణ్యస్నానాలకు వర్షంలోను భక్తుల సందడి నెలకొంది,పుణ్య స్నానాల అనంతరం శ్రీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకు న్నారు.గోదావరి స్నానఘట్టాల వద్ద నీటి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరగకుండా వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి నుండి వెల్గటూర్ ఉమ్మడి మండలంలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు, చెరువు ల్లోకి భారీగా నీరుచేరింది.వెల్గటూర్ సమీపం లోని పెద్దవాగులోకి భారీగా వరద నీరు చేరింది. వాగుపై నిర్మిస్తు న్న కాళేశ్వరం లింక్ 2 ప్రాజెక్టు పంప్ హౌజ్ వద్ద వరద ఉధృతిపెరిగింది. మండలంలో మొన్నటి వరకు చెదురు మొదురుగా కురిసిన వర్షంతో చెరువు లు, కుంటలు నిండకపోవడంతో ఆందోళన చెందిన రైతులు గత మూడురోజుల్లో రెండుసార్లుకురిసిన భారీ వర్షంతో సమృద్ధిగానీరు చేరడం తో సంతోషం వ్యక్తంచేస్తున్నారు.మరో రెండురోజులు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉండడం,పైనుండి వచ్చేవ రదలతో గోదావరి ఉప్పొంగుతుండడం మూలం గా గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.వాగులు,వంకలు,లోతట్టుప్రాంతా లను వరదలు ముంచెత్తే పరిస్థితి ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండా లని రెవిన్యూ, పోలీస్ అధికారులు సూచించారు.వర్షాలు, వరదలవల్ల అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ఎప్పటి కప్పుడు తగుచర్యలు తీసుకొంటున్నారు.

# వర్షాలకు కూలిన రెండు ఇండ్లు - తప్పిన పెను ప్రమాదం

**-కూలిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 18 :**

కోరుట్ల పట్టణంలోని బండపల్లి 30వ వార్డులో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండు ఇండ్లు కూలిపోయాయి. అదృష్టవశాత్తూ, ఇంటి యజమానులు ఎండి అమిరుద్దీన్, ఎండి లతీఫ్ అప్రమత్తంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటన సమాచారం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు, హైదరాబాద్ వెళ్తున్న మార్గమధ్యంలోనే కోరుట్లకు చేరుకుని కూలిన ఇండ్లను పరిశీలించారు.బాధిత కుటుంబాలను పరామర్శించి, వెంటనే అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జువ్వాడి నర్సింగరావు వెంటనే కోరుట్ల తహసిల్దార్ కృష్ణమోహన్, మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్‌గౌడ్‌కు ఫోన్ చేసి,తక్షణ సహాయం అందించాలంటూ ఆదేశించగా వారు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆ రెండు కుటుంబాలకు ఇంద్రమ్మ గృహాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటాం.తక్షణ సహాయం కింద రూ. 1,20,000 మంజూరు చేయాలని అధికారులను కోరాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రిస్టియన్ కమ్యూనిటీకీ నిధులు కేటాయించాలి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కోసం నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావును వర్షకొండ గ్రామం సీఎస్ ఐ క్రిస్టియన్ సంఘ సభ్యులు గ్రామంలో సి.ఎస్.ఐచర్చ్ నూతనంగా నిర్మింప బడుతున్న చర్చి క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కు ఐదు లక్షల రూపాయలు నిధులు కేటాయించగలరని కోరారు.ఈసందర్భంగా జువ్వాడి నరసింగరావు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పాస్ట్రేట్ రెవరెండ్,కె బాబురావు,మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్ ,బైన శాంతయ్య, ఆవుల రాజ్ కుమార్, దొంతుల శివ, రెబ్బటి రాజశేఖర్,యువ నాయకులు దేశెట్టి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం డబ్బా,ఇబ్రహింపట్నం గ్రామలలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం బడుగుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామలలోని సర్వాయి పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటాలను ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కోటి దేవారెడ్డి, గౌడ సంఘ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, రాజం గౌడ్, సంఘ సభ్యులు అబ్బురి ప్రకాష్, నేరెళ్ల రాజ్ కుమార్, అబ్బూరి ఆనంద్ రాజ్, ఆనంద్, శ్రీనివాస్, దశ గౌడ్, ఈమెల్ గౌడ్, రంజిత్, నేరెళ్ల అంజా గౌడ్, అబ్బూరు వేణు, వెంకటేష్ ఆకు రమేష్, సత్య నంద, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రకు మార్కెట్ కమిటీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల. వ్యవసాయ మార్కెట్ కమిటీ సోమవారం విజ్ఞాన యాత్తకు వెళ్ళారు.ఇతర మార్కెట్లను సందర్శించి ఇతర మార్కెట్లలో రైతులకు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. తెలుసుకొని ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డును అభివృద్ధి చేయుటకు మార్కెట్ కమిటీ పాలకవర్గం విజ్ఞాన యాత్రపై వ్యవసాయ మార్కెట్ కమిటీ లాతూర్ మహారాష్ట్ర లో సందర్శించారు. లాతూర్ మార్కెట్ యార్డ్ ను రైతులకు సంబంధించిన సోయాబీన్, కందులు పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ సెక్రటరీ సతీష్ ఘోష్ తెలిపారు. విజ్ఞాన యాత్రకు వెళ్లిన కమిటీకీ అక్కడ సీఈవో పలు సూచనలు చేశారు. విజ్ఞాన యాత్ర లో మార్కెట్ కమిటీ అధ్యక్షులుబోరిగం రాజు, ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి డైరెక్టర్ లు గుమ్మల రమేష్,రాజేశుని భుమరెడ్డి,తిప్పిరీ అశోక్, బుస రాజేశ్వర్, బాధనకుర్తి భుమన్న ,రావుల గణేష్ పాలకవర్గ సభ్యులు ,మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** ప్రజావాణి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన రెండు ఇండ్లు - తప్పిన ప్రమాదం





**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 18 :** కోరుట్ల పట్టణంలోని బెండపల్లి 30వ వార్డులో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండు ఇళ్లు కూలిపోయాయి. అదృష్టవశాత్తూ ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండటంతో ప్రాణాపాయం తప్పింది.బెండపల్లి మోట పైప్ ఏరియాకు చెందిన ఎండి అమిరుద్దీన్ (చాలా బీదవారు, ఫిజికల్‌గా హ్యాండీక్యాప్), ఎండి లతీఫ్ (ఆటోడ్రైవర్) ఇళ్లు తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కూలిపోయాయి. ఆ సమయంలో కుటుంబ సభ్యులు, చిన్న పిల్లలు సహా అందరూ ఇంట్లోనే ఉన్నా, అప్రమత్తంగా బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు.ఈ సంఘటనపై అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్, మహమ్మద్ సులేమాన్ (సామాజిక కార్యకర్తలు) స్పందించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది.ఈ విషయాన్ని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ కు తెలియజేసి ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులకు సహాయం అందించాలని కోరారు.ఆ కుటుంబాలకు ఇంద్రమ్మ హౌసింగ్ స్కీం కింద ఇళ్లు మంజూరు చేయాలని, అవసరమైతే ప్రభుత్వ రుణ సాయం అందించాలని కూడా అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ ,మహమ్మద్ చాంద్,యూత్ నాయకుడు మహమ్మద్‌సులేమాన్ డిమాండ్ చేశారు.

# మా గోడును పట్టించుకోండ్రి సారు

**-20 ఏళ్ళుగా ప్రభుత్వ భూమి సాగు**

**-పట్టాలు ఇప్పించాలని ప్రజావాణిలో వినతి**



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 18 :** 20 ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాము అయినా మా గోడును పట్టించుకునే నాథుడే లేడు. మా బాధను పట్టించుకుని మేము సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇప్పించండి సారు...అంటూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వెల్గటూర్ మండలంలోని చెగ్యం గ్రామనికి చెందిన రైతులు జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇట్టి వినతిపత్రం లోని వివరాల ప్రకారం చెగ్యం గ్రామంలోని 289,341, 344 సర్వే నంబర్లలోని 54 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ భూమిని సుమారు 175 మంది రైతులు గత 20 సంవత్సరాలుగు సాగు చేసుకుంటున్నారు.గత ప్రభుత్వంలో పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేయుటకు అసైన్మెంట్ కమిటీ తీర్మానం చేసిందని, అయితే సర్టిఫికెట్లు తయారు చేసి పంపిణీ చేసే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో అట్టి పట్టా సర్టిఫికెట్ల పంపిణీని నిలుపుదల చేశారని, ప్రస్తుతం పై సర్వే నంబర్లలో సాగు చేసుకుంటున్న 175 మంది లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇప్పించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిల్ల లావణ్య సనీల్,గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన యోధుడు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డులోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఎమ్మెల్యే డా.సంజయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం సర్ధార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘ నాయకులు, సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**-పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**చురకలు విలేకరి,వెల్గటూర్, ఆగస్టు 18 :** భారీ వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో వెల్గటూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు పరివాహక ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి సిఐ రాం నర్సింహా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండలంలోని కోటిలింగాల వద్ద పెరుగుతున్న గోదావరి నదిని పరిశీలించారు. రైతులు, మత్స్యకారులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు.ఆయన వెంట స్థానిక ఎస్ ఐ ఉమాసాగర్, ఈఓ కాంతారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్,ధర్మకర్త గుమ్ముల వెంకటేష్, గజ ఈతగాళ్ల, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 18 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వేంపేట్,వెల్లుల్ల, జగ్గసాగర్ గ్రామాల్లో గౌడ్ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు గౌడ కులస్తులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.వేంపేట్ లోని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లూరి మహేంధర్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసి పుల్ల శేఖర్,అల్లకొండ ప్రతాప్,మాజీ ఎంపీటీసీ పుల్ల జగన్,బావు రాజేందర్,వేముగంటి శ్రీనివాస్ పుల్ల దశాగౌడ్,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ



**చురకలు విలేకరి,కోరుట్ల,ఆగస్టు 18 :** సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని, సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న పిఆర్టియు టిఎస్ రాష్ట్ర మహాధర్నాలో తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటసుధీర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1ను పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తూ పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటసుధీర్ సిపిఎస్ అనేది ఉపాధ్యాయ%-%ఉద్యోగులపై శాపంలా మారిందని, ఇది పూర్తిగా రద్దు అయ్యేవరకు మా పోరాటం ఆగదన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే సిపిఎస్ రద్దు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు సురేఖ, సైఫోద్దీన్, జ్యోతిలక్ష్మి, నరహరి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, యూసుఫ్ అలీ, మండల అధ్యక్షులు అబ్దుల్ వాజిద్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, శేఖర్, శశాంక్, ఆంజనేయులు,కృష్ణమాచార్యులు, శ్వేత, స్వర్ణలత, అజీమ్, నజీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం సన్నద్ధం

**-500మందితో ఎంఐఎంలో చేరిన మాజీ కార్పొరేటర్ ఆరిఫ్**
**-సాలార్ చౌక్లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 18 :** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం పార్టీ అన్ని అస్త్ర శస్త్రాలతో పోటీకి సన్నద్ధంగా ఉందని, రెడీ కరీంనగర్ అంటూ యువత ఎంఐఎంలో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఆదివారం నగరంలోని సాలార్చౌక్ లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఖాన్ పుర మాజీ కార్పొరేటర్,తెలంగాణ హజ్ కమిటీ మాజీ మెంబర్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆరిఫ్ అహ్మద్, తన 500 మంది అనుచరులతో ఎంఐఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన ఆరిఫ్ కు, అతడి అనుచరులందరికీ గులాం అహ్మద్ హుస్సేన్ ఆకుపచ్చ కండువా కప్పి సాలార్ చౌక్లో ఎంఐఎంలోకి ఆహ్వానించారు. సాలార్ చౌక్ నుంచి పాదయాత్రగా ఖాన్ పుర రోడ్డు మీదుగా క్రిస్టల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కు వందలాది మంది జనంతో ర్యాలీగా తరలివచ్చారు.ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఖాన్పుర మాజీ కార్పొరేటర్ ఆరిఫ్,గతంలో ఎంఐఎం పార్టీలో చేరుతానని,ఎంఐఎం సిద్ధాంతాలకు,పార్టీ విధివిధానాలకు ఆకర్షితుడై గత ఆరు సంవత్సరాల క్రితం ఆర్జీ పెట్టుకున్నాడని,ఆరిఫ్ ఆర్జీ అంశాన్ని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో ఆరిఫ్ను పార్టీ లోకి తీసుకునే అంశంపై ముందుగా నగరంలోని ఎంఐఎం పార్టీ వివిధ డివిజన్ల మెజారిటీ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ఆరిఫ్ ను పార్టీలోకి తీసుకునే విషయాన్ని నగర కమిటీలో కూలంకషంగా చర్చించాక, మెజారిటీ డివిజన్ల అధ్యక్షులు అభిప్రాయంతో, నగర కమిటీ సభ్యులు, పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లాక, ఆరిఫ్ ను ఎంఐఎంలోకి తీసుకోవాలని గత 15రోజుల క్రితం తమ అధినేత ఒవైసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, అనంతరం ఈరోజు ఆరిఫ్ను ఎంఐఎంలోకి చేర్చుకోవడం జరిగిందన్నారు.ఆరిఫ్ ఎంఐఎంలో చేరడంతో కారా?నా గడ్డ ప్రాంతంలో,ఎంఐఎం మరింత బలీయమైన శక్తిగా రూపాంతరం చెందిందన్నారు.గత 5సంవత్సరాలుగా పార్టీని దశలవారీగా నగరంలో నిర్మాణం చేస్తూ...40డివిజన్లలో ఎంఐఎంను క్షేత్రస్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని అత్యధిక డివిజన్లలో గెలిపించి, 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి కరీంనగర్లో ఎంఐఎం పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. సాలార్ చౌక్ నుంచి క్రిస్టల్ కన్వెన్షన్ వరకు దారి పొడవునా జనప్రవాహంలా మారింది. ఆరిఫ్ చేరికతో ఎంఐఎం పార్టీలో నూతన ఉత్తేజం కనిపించింది. ఉమ్మడి జిల్లాలోని మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల, గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి ప్రాంతాల నుంచి ఎంఐఎం పార్టీ నాయకులు ఈ చేరికల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ యూసుఫ్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, ఖాజా మజారోద్దీన్, తాజొద్దీన్, సాజిద్,అసదుల్లా బేగ్, మాజిద్ హుస్సేన్ తో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**-రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 18 :** రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడీన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వక్తలు పేర్కొన్నారు.ఎల్లారెడ్డి పేట మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గంట శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ప్రజాప్రతి నిధులు,గౌడ సంఘం నాయకులు సభ్యులు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నాయకులు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు.బడుగుల ఆశా జ్యోతి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడీన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.మండల గౌడ సంఘం ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బడుగుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని అన్నారు.గ్రామాల్లో పాలకులు ఇష్టారాజ్యంగా పన్నులు వేస్తుంటే ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి పాలకులకు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను వరంగల్ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని అన్నారు.సాధారణ గీత కుటుంబంలో జన్మించి దొరలు, జాగిర్ల నుంచి మొగల్ రాజులను గడగడలాడించి తెలంగాణ పౌరుషాన్ని తెలిపిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని,ఆయన సేవలు చిరస్మరనీయమన్నారు.ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరస కృష్ణ హారి,ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి,జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్, బిజెపి సోషల్ మీడియా ప్రతినిధి మాలోత్ సాయి కిరణ్ నాయక్, గంట బాలకృష్ణ, గౌడ్ , గౌడ సంఘం ప్రతినిధులు బోల్గం రంగా గౌడ్, పందిల్ల లింగం గౌడ్ , గంట బాల గౌడ్,గంట ఆంజనేయులు గౌడ్, గంట బుచ్చా గౌడు, గంట చిన్న ఎల్లా గౌడు,గంట సతీష్ గౌడ్,పుల్ల య్యగారి తిరుపతి గౌడు,గంట రవీందర్ గౌడ్,బుచ్చి లింగి సంతోష్ గౌడ్ ,గౌడ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

# దేవాలయాలలో చోరీ

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్ట్ 18 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో ఆదివారం రోజున రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామం శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దాని దగ్గరలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో మొత్తం సుమారుగా 2 1నరతులాల బంగారం, 59 తులాల వెండి ఆభరణాలను దొంగలించారని,పూదరి కృష్ణ ఫిర్యాదు చేయగా ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.



# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగిస్తాం



**చురకలు విలేకరి వీణవంక ఆగస్టు 18 :** వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సర్వాయి పాపన్న గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడారు.సర్వాయి పాపన్న గౌడ్ కుల,మతాలకు అతీతంగా అందరికీ రాజ్యాధికారం సాధించాలని కోరుకున్న ఏకైక వ్యక్తిని కొనియాడారు.వీరి జయంతుని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఒక 12 మందితో మొదలైన పోరాటం 12వేల మంది సైన్యం తయారు చేసిన మహోన్నతమైన వ్యక్తి కొనియాడారు.కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బుర్ర రాములు గౌడ్, పల్లె రాములు, బొంగోని రాజా గౌడ్, రాజారాం గౌడ్ చేపూరి మొగిలి గౌడ్ ,రాపర్తి సతీష్ గౌడ్,తాళ్ల పెల్లి శ్రీనివాస్గౌడ్,మహేష్ గౌడ్, ఓల్లాల శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కెఎంసి హాస్టల్ వర్కర్స్‌కు జీతాలు ఇవ్వాలి



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 18 :** కాకతీయ వైద్య కళాశాల మేన్స్ అండ్ ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్స్ కు గత 8 నెలలుగా వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడు రోజులుగా బారి వర్షం సైతం లెక్కచేయకుండా ఏకశిలా పార్క్ నందు సమ్మె చేస్తున్నారు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరి అధికారులు వెంటనే స్పందించి హాస్టల్ వర్కర్స్ కు చెల్లించవలసిన ఎనిమిది నెలల పెండింగ్ వైదనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జిల్లపెల్లి సుధాకర్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న అన్ని సంఘాలను ఐక్యంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేద్దామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో అల్లం రమేష్,రాణి, రాజకుమారి, ఎండి. అతిక్, రాము, మంద కవిత, రవి, బాబు శశి బరుపాటి యాకయ్య, సునీత, జ్యోతి, ప్రకాష్, పరమేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 18 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు 80500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.లబ్ధిదారులు బద్ది పడిగే లతకు 9000, ధర్మరపు బాలయ్య 20000,సయ్యద్ గోరిబి 14500, పెంజర్ల రాజవ్వ 14000, కురుకుంట్ల లత 23000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు అన్న వేణి రవి. న్యాలకంటి సతీష్ .పాండవుల శ్రీనివాస్. అందే చంద్రయ్య. గుర్రం మహేష్ .కొండరాజు. చెట్కూరి రాజు. నజీర్ బద్దిపడిగే మల్లారెడ్డి. సోమారపు బెంజి తదితరలు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18 :** భారత తొలి తెలుగు విప్లవకారుడు.. మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం.. బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు అని కొనియాడారు.సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద వెలిచాల రాజేందర్ రావు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ మహానీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన ఆ సమాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. అతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ నాడు మొగల్ చక్రవర్తుల వెన్నులో భయం పుట్టించిన ఘనుడు అని పేర్కొన్నారు. గోల్కొండ కోట పై జెండా ఎగరవేసిన బహుజనల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కొనియాడారు. 1650 వ సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ ప్రస్తుత జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జన్మించారని పేర్కొన్నారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 18 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణికి 265 దరఖాస్తులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18 :** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 265 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ పాల్గొన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధి కారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ భవనాల పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను అవసరమైన వివిధ శాఖలకు కేటాయిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై విస్తృత అవగాహన కల్పించాలని మెప్మా, డిఆర్డిఓ అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయం కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## మద్యం తాగి వాహనం నడిపిన

# వ్యక్తికి జైలు శిక్ష ,జరిమానా





**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18 :** మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి కరీంనగర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడు రోజుల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధించింది. రాజస్థాన్‌కు చెందిన నర్సిరామ్ (40), తండ్రి లాలారామ్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి, సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి రవీందర్ రెడ్డి, నిందితుడు తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు నిర్ధారించారు.దీంతో నిందితుడికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్ష అమలు నిమిత్తం నిందితుడిని కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విష జ్వరంతో పారిశుద్ధ కార్మికుడు మృతి



**చురకలు విలేఖరి చిగురుమామిడి,ఆగస్టు 18 :** మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు జుట్టు స్వామి 51 అనే వ్యక్తి విష జ్వరంతో ఆదివారం రాత్రిమృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు మృతుడు గత వారం రోజులుగా జ్వరంతో బాధపడగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నాలుగు రోజుల వ్యవధిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు కాగా స్వామి మరణ వార్త తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం అలాగే ఎఫ్ఈఓ అధ్యక్షులు మంద శ్రీనివాస్ కలిసి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడారు మృతుడు పేదరికంతో ఉన్నారని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18 :** మానకొండూరు మండల కేంద్రంలో సోమవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఊరు కొడితే ఏమి ఫలం ,పల్లె కొడితే ఏమి ఫలం కొడితే గోల్కొండ నే కొట్టాలని 17వ శతాబ్దంలోని దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.వారిలోని పోరాటపటిమని అనుసరించి రాజ్యాధికారం దిశగా గౌడ సోదరులు పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు . అనంతరంచర్ల బూత్కూర్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌడ నేతలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మల్యాల రాములు గౌడ్ ఏరూకొండ లక్ష్మయ్య గౌడ్ ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,అరుకాల శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్ ,కత్తి తిరుపతి గౌడ్ ,దూలం తిరుపతి గౌడ్, కత్తి ప్రేమ్ గౌడ్ ,కత్తి నీలేష్ గౌడ్ ,దరిపెల్లి సంపత్, వాసన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వివిధ శాఖల సమన్వయ సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 18 :** స్వాతి మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని వివిధ శాఖల ముఖ్య అధికారులతో స్పందన శ్రీ మైత్రి శ్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమక్షంలో జిల్లా స్థాయి మీటింగ్ కే సురేష్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అధ్యక్షతన గోదావరిఖనిలోని సాయి లీల బ్లాంకెట్ హాల్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న హాజరై మాట్లాడుతూ మహిళలు మరియు ఆడపిల్లల అభివృద్ధిలో ముందుండాలని ఆరోగ్యము కాపాడుకుని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించినారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి అడ్వకేట్ ప్రదీప్ ,, అడ్వకేట్ రాజేందర్, అడ్వకేట్ కిరణ్ మాట్లాడుతూ వివిధ చట్టాల పైన అనగా వరకట్న వేధింపులు హింస, మానవ అక్రమ రవాణా, హెచ్ఐవి ఎయిడ్స్ చట్టము, ఆర్టికల్ 21 గురించి విపులంగా సభ్యులను ఉద్దేశించి అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమానికి షీ టీం పెద్దపల్లి జిల్లా నుండి స్నేహలత మేడం , సురేష్ షీ టీం , భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత , టీబీ అలర్ట్ ఇండియా డిస్టిక్ ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ , టీబీ ఆఫీసర్ సుధాకర్ , స్పందన శ్రీ మైత్రి శ్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శారద , సంస్థ యొక్క సిబ్బంది ప్రేమ్ కుమార్, రెహమత్ బోర్డు డైరెక్టర్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటి సభ్యులు హాజరైనారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**-గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేకుండా అవసరమైన సహాయక చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు. మరి కొన్ని రోజులపాటు భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు,మండలాలు, గ్రామాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు.జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవాలని కోరారు.ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని,వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని,దీని కోసం స్థానిక అన్ని శాఖల అధికారుల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని కోరారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ, పోలీస్ శాఖ,నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ఒకవేళ ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశం ఉందని,తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు,కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని,శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని,తడిగా ఉన్న కరెంట్ పోల్స్,ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని,వరద నీరు వెళ్లే నాలాలు,మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు.విద్యుత్ స్తంభాలు,చెట్లు విరిగిపడే ప్రమాదాలు ఉంటాయని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.వర్షాలు,వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని,కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే,ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు.శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద నీటి కారణంగా ప్రాజెక్టు నిండి వరద గేట్లు ఎత్తి గోదావరినదిలోకి వదిలి పెట్టారని జిల్లాలో గోదావరినది పరిసర ప్రాంతాల లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని కోరారు.

# నేరెళ్ల పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 18 :** ధర్మపురి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జగిత్యాల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బారీ వర్షాల నేపథ్యంలో సిబ్బంది సమయపాలన పాటించాలని డాక్టర్ శివకుమారికి సూచించారు.ఆసుపత్రి రికార్డులను, పరిశీలించి , అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. లాబ్ పరీక్షలను,టీకాల నిల్వలను పరిశీలించారు. అనంతరం నేరెళ్ల గ్రామంలో జరుగుచున్న ఇంటింటి జ్వర పీడితుల నమోదు మరియు లార్వా నిర్మూలన, సర్వే ను పరిశీలించి రికార్డు లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు, మరియు ఇంటి చుట్టు ప్రక్కన నీరు నిల్వ ఉండకుండ చూడాలని తెలిపారు. ఇండ్ల మధ్య గల ఖాళీ స్థలాలు, ఖాళీ గా ఉన్న నిలువ నీటిని తొలగించి విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బంది కి సూచించారు. దోమలు మరియు వాటి లార్వా ల నిర్మూలన కై ప్రజలు ప్రతి రోజు డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఖాళీ కుండలు, కొబ్బరి బోండా లు, ప్లాస్టిక్ కాంటెయినర్లు, టైర్లు, ఖాళీ సీసాలు, డ్రమ్ములు, సిమెంట్ కుండీలు రోళ్లు, టైర్లు పూలకుండీలు, కూలర్ లు మొదలైన వాటిని నిర్మూలించడం ద్వారా దోమల పెరుగుదల ను అరికట్టవచ్చని వివరించారు. ఆయన వెంట సి.హెచ్.ఓ ఎల్లంకి శ్రీనివాస్, సూపర్ వైజర్ లు వెంకట్, సులోచన లు, ఎ.ఎన్. ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ శోభన్ బాబు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో జాప్యం జరగకుండా చూడాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 18 :** ధర్మపురిలో జరుగుతున్న డ్రైనేజీ,రోడ్డుల పనులలో జాప్యం జరుగుతోందని ఆలస్యం లేకుండా, త్వరగా చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ అన్నారు. సోమవారం భాస్కర్ ఆధ్వర్యంలో సమస్యలపై మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణ కేంద్రంలోని 3, 11, 12,13, వార్డులలో అభివృద్ధి పనులలో జాప్యం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, అభివృద్ధి పేరుతో ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీలకు పూడిక తీసి గత 20 రోజులుగా అలాగే వదిలేసి జాప్యం చేస్తూ పనులు ప్రారంభించక అలాగే వదిలేసరని ఆరోపించారు. ఇటీవల సాయిని అనసూర్య ,సాగర్,,రమణ ల ఇల్లు కాంట్రాక్టర్ తప్పిదం వలన కూలిపోయిందున కాబట్టి ప్రభుత్వం బాధ్యత వహించి,తీసుకొని అట్టి బాధితులకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయలని డిమాండ్ చేసారు. ఈ సమస్యలు సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించి పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ ,జిల్లా కార్యదర్శి బెజ్జరపు లవన్, సీనియర్ నాయకులు నల్మాసు వైకుంఠం, పల్లర్ల సురేందర్, ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, మండలోజు సూరజ్,కశెట్టి హరీష్,పాత నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మహాబిల్వార్చన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 18 :** మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి వారికి మహాబిల్వార్చన మహెూత్సవం నిర్వహించారు.అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోతర పుజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ద ప్రసాధ వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యల నరేష్,బండారి విజయ్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అందరికి ఆదర్శం



**చురకలు విలేకరి,ఎండపల్లి,ఆగస్టు 18 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కల్లూగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహుజన రాజ్య వ్యవస్థాపకుడు పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవంను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంచారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు తోడేటి రాజయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు,బొంగని సత్తయ్య గౌడ్,సంఘం సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

## బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న




**చురకలు విలేకరి,రాయికల్, ఆగస్టు 18 :** గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని గౌడ సంఘం అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు.సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్‌లు, భూస్వా ముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉత్కం సాయ గౌడ్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,నాయకులు సామల్ల వేణు,కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి,కొప్పెల మహిపతి రెడ్డి,కాదర్ల చంద్రశేఖర్,కొల్లూరి వేణు,కోడిపెల్లిస్వామి రెడ్డి,గౌడ సంఘం సభ్యులు అనుపురం రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు

-వరద నీటిలో కొట్టుకు పోయిన ఐదుగురు
-మహారాష్ట్రలోని ఓ బాబా వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ఘటన
-హుటాహుటిన తరలివెళ్లిన కుటుంబ సభ్యులు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ కు చెందిన నలుగురితో పాటు మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలోని వరద నీటిలో గల్లంతు అయినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వరదలో కొట్టుకుపోయిన వారిలో షేక్ అఫ్రీన్ తన భర్త సలీం కు ఫోన్ చేసి వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నామని, పిల్లల్ని మంచిగా చూసుకోవాలని రోధిస్తూ చెప్పిందని, తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని స్థానికులు తెలిపారు. వీరంతా బోధన్ కు సుమారు 150 కిలో మీటర్ల దూరంలోని ఓ బాబా వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిలో అఫ్రీనా తో పాటు హసీనా, సమీనా, ఆఫ్రీన్, అబ్బు అనే యువకుడు, మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఉన్నారు. వీరిలో అబ్బు వరద నీటి ప్రవాహం నుండి ప్రాణాలతో బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గోదారమ్మకు పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు



**చురకలు విలేఖరి,మెట్ పల్లి, ఆగస్టు, 18 :** ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయి ని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు ఈరోజు గోదారమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహం తో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలా రు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మెట్టుపల్లి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేంద ర్రెడ్డి పెరుమళ్ళ సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ హఫీజ్ శ్రీనివాస్ కొమిరెడ్డి లింగారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# యూరియా కొరత బీజేపీ పాపమే

-తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు మాట్లాడడం లేదు
-ఎరువుల కొరతపై లోక్‌సభలో ఎంపి వాయిదా తీర్మానం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,ఆగస్టు18 :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత బీజేపీ పాపమేనని పెద్దపల్లి గడ్డం వంశీ కృష్ణ ఆరోపించారు. తెలంగాణలో నెలకొన్న తీవ్ర ఎరువుల కొరతపై సోమవారం పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. యూరియా కొరతను నివారించి సరిపడా ఎరువులు రాష్ట్రానికి కేటాయించాలని ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవితో కలిసి పార్లమెంట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సమస్యపై తక్షణమే చర్చ జరపాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని ఎంపీ వివరించారు. దీని వల్ల 5.30 లక్షల మెట్రిక్ టన్నుల భారీ కొరత ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడటం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, భారతదేశం ఇప్పటికీ యూరియాలో 20 శాతం, డీఏపీలో 60 శాతం, ఎంఓపీలో 100 శాతం దిగుమతులపై ఆధారపడుతోందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 50 శాతం ఉన్న బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఎందుకు యూరియా కొరతపై మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదని ఆరోపించారు. న్యాయంగా తెలంగాణకు రావాల్సిన ఎరువులను వెంటనే సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు అక్రమంగా దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆయన కోరారు.

# అయ్యప్ప ఆలయంలో మహాబిల్వార్చన



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఆగస్ట్ 18 :** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి వారికి మహాబిల్వార్చన మహెూత్సవం నిర్వహించారు.అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం,అష్టోతర పుజలు నిర్వహించారు. అనతరం భక్తులకు తీర్ద ప్రసాధ వితరణ జరిగింది.ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యల నరేష్,బండారి విజయ్ ,భక్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయానికి వెళ్లేది ఎలా..?



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 18 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అర్బన్, రూరల్ మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు ప్రజలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులు కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు కార్యాలయ ఆవరణలోనే నిలిచి పోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలు వర్షపు నీరు తమ వాహనాలతో, నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షానికి చిత్తడి మారుతున్న కార్యాలయ ఆవరణలో వీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** సెల్ఫోన్ మాట్లాడుతూ అజాగ్రత్తగా, వేగంగా వాహనం నడిపి ఒకరికి మృతికి కారణమైన నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.3500 జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం తీర్పు వెలువరించారు.జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట్ల గంగవ్వ 2021 జనవరి 24న రాయికల్ మండలంలోఇన కుమ్మరిపల్లి గ్రామంలో తన బంధువుల ఇంట్లో ఫంక్షన్కు వెళ్తున్న క్రమంలో జగిత్యాలలో టిఎస్ 0 1 యూఏ 3856 నంబర్ గల టాటా ఏస్ వాహనం నడుపుతున్న పరంకుశం వంశీకృష్ణ అనే వ్యక్తి సెల్ఫోన్లో మాట్లాడుతూ అజాగ్రత్తగా, వేగంగా వాహనం నడుపుతూ మోరపల్లి గ్రామ శివారులో టాటాఏస్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గంగవ్వ వాహనం నుండి కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కోడలు మెరుగు రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అప్పటి ఎస్ఐ చిరంజీవి నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేశారు. ఈకేసును విచారించి జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.3500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంతో కృషి చేసిన పిపి మల్లికార్జున్, విచారణాధికారులు కృష్ణకుమార్, చిరంజీవి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లె ప్రాంతంలో సోమవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పేకాట స్థావరంపై జగిత్యాల టౌన్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.80,600 నగదును సీజ్ చేసినట్లు జగిత్యాల టౌన్ సీఐ పి.కరుణాకర్ తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 18 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదాసుసత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కరీంనగ ర్ లోని వారి నివాసానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. పలువు రు మండల నాయకులు పాల్గొ న్నారు.